RNI NO:APTEL /2023/90201

రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in   rajadhanivoicedaily@gmail.com

సంపుటి : 02 | సంచిక : 339 | 30 శుక్రవారం అక్టోబరు 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

RAJADHANI VOICE రాజధాని వాయిస్ TELUGU DAILY

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కొనసాగుటకు

గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు

నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు

మండలాల వారిగా విలేఖరులు కావవలెను

ఆసక్తి గలవారు సంప్రదించగలరు.

9030343195

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

విపత్తు నిర్వహణలో సీఎం పనితీరు బాగు: పవన్ కల్యాణ్

అమరావతి, అక్టోబర్ 29 :‘ ‘అర్నబ్ అతి తీవ్ర తుపాను వేళ.. విపత్తు నిర్వహణలో ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు ప్రశంసనీయం. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు ప్రాధాన్యమిస్తూ ఆయన చేసిన కృషి బాగుంది. తుపాను హెచ్చరికలు వచ్చినప్పటి నుంచి అన్ని శాఖలనూ ముఖ్యమంత్రి సమన్వయం చేస్తూ నిరంతరం పర్యవేక్షించిన తీరు అభినందనీయం’ అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన హైబ్రిడ్ విధానంలో గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. సీఎం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా, పునరావాస కేంద్రాల్లో అవసరమైన చర్యలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారన్నారు. సహచర మంత్రివర్గ సభ్యులతో పాటు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల సిబ్బందిని ఆయన అభినందించారు. ‘ఉప్పాడ తీరం వద్ద తుపాను తీవ్ర ప్రభావం చూపింది. ఇక్కడ 40 పడవలు దెబ్బతినగా.. ఇదే ప్రాంతానికి చెందిన వారి 117 పడవలు కోనసీమ జిల్లాలో ధ్వంసమయ్యాయి. వీరితో పాటు రాష్ట్రం మొత్తం మీద పడవలు, వలలు నష్టపోయిన మత్స్యకారులకు సాయం అందించాలి’ అని కోరారు. ‘ఉప్పాడ ప్రాంతంలో చేనేత కార్మికులు సైతం ఇబ్బందులు పడ్డారు. వారి జీవనోపాధికి ఇబ్బంది కలిగింది. నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలి’ అని ప్రస్తావించారు.

బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

రెండు రోజుల్లో 100% విద్యుత్ పునరుద్ధరణే లక్ష్యమని ప్రకటన

రూ.4600 కోట్ల ప్రాథమిక నష్టం జరిగిందని కేంద్రానికి నివేదిక

నష్టపోయిన రైతులకు పరిహారం,

పునరావాస శిబిరాల నుంచి వెళ్లేవారికి ప్రత్యేక ప్యాకేజీ

అమరావతి, అక్టోబర్ 29 :“తుపానును మనం పూర్తిగా నివారించలేం. కానీ, మనకు ఉండే ప్రత్యేక పరిస్థితుల్లో దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించాలి. అర్నబ్ తుపానును సమర్థవంతంగా ఎదుర్కొని ఎవరికీ ఇబ్బంది లేకుండా చేసే బాధ్యత తీసుకుంటాను” అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ‘అర్నబ్’ తుపాను సృష్టించిన బీభత్సం నేపథ్యంలో గురువారం ఆయన కృష్ణా, పశ్చిమ గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ చర్యలను, భవిష్యత్ ప్రణాళికలను సుదీర్ఘంగా వివరించారు.

ముందస్తు చర్యలతో ప్రాణనష్టం తగ్గించాం

గతంలో 1977 దివిసీమ తుపాను, 1996 కోనసీమ తుపాను సృష్టించిన విధ్వంసాలను గుర్తుచేసుకున్న చంద్రబాబు, ఆ అనుభవాలతో ఈసారి పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. “ఈసారి ఒకే ఒక్క టార్గెట్ పెట్టుకున్నాను, ప్రాణ నష్టం సున్నాగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నా. దురదృష్టవశాత్తు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. టెక్నాలజీని ఉపయోగించి తుఫాను గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేశాం. రాత్రంతా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ విభాగాలను మోహరించాం. ఏ ప్రాంతంలో ఎంత తీవ్రత ఉంటుందో నిమిష నిమిషానికి సమాచారం అందించాం. దీనివల్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం” అని ఆయన వివరించారు. కొంతమంది తుపాను హెచ్చరికలను ఎగతాళి చేశారని, కానీ తీవ్రత పెరిగాక వాస్తవం గ్రహించారని అన్నారు.

30 ఏళ్ల కిందటి జ్ఞాపకాలు కళ్లముందు..

ఈ సందర్భంగా 30 ఏళ్ల క్రితం 1996లో వచ్చిన తుఫాను నాటి భయానక పరిస్థితులను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. “ఆ రోజు నా కళ్ల ముందు ఆ దృశ్యాలు ఇంకా కదలాడుతున్నాయి. అప్పుడు ప్రైవేట్ ఫ్లైట్స్ లేవు, డిఫెన్స్ విమానంలో వచ్చాను. ఆర్మీ హెలికాప్టర్ సిబ్బంది ప్రాణాపాయం ఉంటుందని నన్ను తీసుకెళ్లలేమని చెప్పినా, నేను బలవంతం చేసి వెళ్లాను. రోడ్డు మీద దిగి మత్స్యకార గ్రామాలను చూస్తే భయంకరమైన దృశ్యాలు కనిపించాయి. ముమ్మిడివరం, అమలాపురంలో దిగి ప్రజలకు ధైర్యం చెప్పి, రాజమండ్రి ఆర్డీవో ఆఫీసునే సెక్రటేరియట్‌గా మార్చి, ప్రతి మండలానికి ఒక సెక్రటరీని నియమించి వారం రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చాం. ఆనాటి పరిస్థితులతో పోలిస్తే, ఈరోజు టెక్నాలజీ సాయంతో వేగంగా స్పందించగలుగుతున్నాం” అని ఆయన తెలిపారు.

తుఫాను నష్టంపై ప్రభుత్వానిదే నిర్లక్ష్యం: వైఎస్ జగన్

తాడేపల్లి, అక్టోబర్ 29 : అర్నబ్ తుఫాను ఆంధ్రప్రదేశ్‌లోని రైతాంగానికి తీవ్ర నష్టాన్ని కలిగించిందని, బాధితులకు సకాలంలో సహాయం అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. తుఫాను ప్రభావిత జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్తలు, పార్టీ అధ్యక్షులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆయన దృశ్యమాధ్యమ సమావేశం నిర్వహించి పంట నష్టం, సహాయక చర్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ ద్వారా సమీక్షలు నిర్వహించడంపై ప్రశ్నలు లేవనెత్తారు. క్షేత్రస్థాయిలో అధికారులు రైతుల పొలాలను సందర్శించకుండా నిఘా కెమెరాల ద్వారా పంట నష్టాన్ని ఎలా అంచనా వేస్తారని ప్రశ్నించారు. ప్రచారానికి ప్రాధాన్యం ఇవ్వడం కంటే బాధిత రైతులకు సహాయం అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని అన్నారు.తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక అంచనాల - మిగతా 2లో..

పట్టణ స్థానిక సంస్థల పోలింగ్‌కు పటిష్ఠ బందోబస్తు: ఎస్ఈసీ

అమరావతి, అక్టోబర్ 29 : నవంబరు 1న జరిగే మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పోలింగ్‌కు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా తెలిపారు. డ్రోన్లు, సీసీటీవీలు, వీడియో చిత్రీకరణతో నిరంతర నిఘా ఉంటుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 36,351 మంది పోలీసు సిబ్బందితో.. 4,372 పోలింగ్ స్టేషన్ లొకేషన్ల పరిధిలో పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. అతి సున్నితమైన 671 పోలింగ్ కేంద్రాలకు 3,355 మంది, సున్నితమైన 1,233 కేంద్రాలకు 4,943 మంది భద్రతా సిబ్బందిని కేటాయించినట్టు తెలిపారు. ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్ఈసీ తెలిపారు.

పంట నష్టం అంచనాలో నిర్లక్ష్యం వద్దు: మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి, అక్టోబర్ 29 : అర్నబ్ తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతునూ గుర్తించి పంట నష్టంపై అంచనా వేయాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. తుపాను వల్ల రాష్ట్రంలోని 16 జిల్లాల్లో 5.42 లక్షల మంది రైతులకు చెందిన 3.51 లక్షల హెక్టార్లలో పంటలు నీటమునిగాయని తెలిపారు. ఇందులో 3.45 లక్షల హెక్టార్లకుపైగా వరి పంట ప్రభావితమైందని, 15 జిల్లాల్లో 22 వేల హెక్టార్లకుపైగా ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లిందని వెల్లడించారు. పంట నష్టంపై వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ నెల 30 నుంచి క్షేత్రస్థాయిలో నష్టాల నమోదును వేగవంతం చేయాలని ఆదేశించారు.“ప్రతి పొలాన్ని పరిశీలించి, రైతుల వివరాలు పక్కాగా నమోదు చేయడంతో పాటు సెల్ఫ్ ఎన్యూమరేషన్ యాప్‌లో నమోదైన వివరాలను క్షేత్రస్థాయిలో సరిచూడాలి. మరోవైపు, పొలాల్లో నిలిచిన నీటిని తొలగించడం, అవసరమైన మందులు, పోషకాలు అందించడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి. నాలుగు వ్యవసాయ, అనుబంధ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి రైతులకు శాస్త్రీయ సూచనలు అందించేలా చర్యలు తీసుకోవాలి. పశు సంవర్ధక, మత్స్య శాఖల పరిధిలోనూ నష్టాలను నమోదు చేయాలి. సిబ్బంది కొరత ఉన్న చోట అదనపు సిబ్బందిని నియమించాలి. నష్టాల అంచనాలో లోపాలు, జాప్యానికి తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి. ఈ అంశంపై ఈ నెల 30న జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తాం” అని మంత్రి పేర్కొన్నారు.

పోలీసులు, లాఠీలకు భయపడొద్దు



దిల్లీ: విపక్ష ఇండియా కూటమి నవంబరు ఒకటో తేదీన నిర్వహించే ‘చలో దిల్లీ’ ప్రదర్శనకు తరలి రావాలని ప్రజలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. పోలీసులు, లాఠీలకు భయపడొద్దని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు రామ్‌లీలా మైదానానికి చేరుకోవాలని కోరారు. ‘ఓటు చోరీ’కి ముగింపు పలికి రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశం కోసం నిర్వహిస్తోన్న మహా ప్రదర్శనలో రాజకీయ పార్టీలకు అతీతంగా విద్యార్థులూ పాల్గొనాలంటూ సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో ఓ వీడియోను పోస్ట్ చేశారు. ‘ప్రధాని మోదీ, అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో విసిగిపోయిన వారందరూ ఈ భారీ ప్రదర్శనలో కలిసి నడుద్దాం’ అని రాహుల్ పేర్కొన్నారు.

మాజీ స్పీకర్ మీరాకుమార్ అధ్యక్షతన ‘ప్రజా అభిశంసన’

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఇండియా కూటమి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే నివాసంలో నిర్వహించనున్న ‘ప్రజా అభిశంసన’ కార్యక్రమానికి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ అధ్యక్షత వహించనున్నారు. ప్రజా అభిశంసన నిర్వహణకు తుది రూపం ఇచ్చేందుకు గురువారం ఇండియా కూటమి నేతలు దిల్లీలోని ఖర్గే నివాసంలో భేటీ అయ్యారు. జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన తీర్మానాన్ని ఖర్గే ప్రవేశపెట్టనున్నారు.

లారెన్స్ పట్టు చీరల పథకం

చెన్నై : సినీ నటుడు, దర్శకుడు, కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ మహిళల కోసం ‘పట్టు చీరలు’ పథకాన్ని ప్రారంభించారు. కొంతకాలం కిందట ఆయనకు ఓ వృద్ధురాలు రాసిన లేఖలో పండగలు, ప్రత్యేక వేడుకలకు కట్టుకోవడానికి తనకు పట్టుచీర కావాలని, పేదరికం కారణంగా కొనలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చలించిపోయిన లారెన్స్ తన పుట్టినరోజు సందర్భంగా ‘పట్టు చీరలు’ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. తొలి విడతగా 5 వేల మంది గ్రామీణ నిరుపేద మహిళలకు అందించనున్నట్లు ప్రకటించారు. ఆ మేరకు చెన్నై రాయపురంలో గురువారం ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఆయన తల్లి కణ్మణితో కలిసి పలువురు మహిళలకు పట్టుచీరలను అందించారు.

నదుల ఉగ్రరూపం

శ్రీకాకుళం, అక్టోబర్ 29 : అర్నబ్ తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నదులు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో ఉత్తరాంధ్ర యావత్తు ఇంకా మునకలోనే ఉంది. పదుల సంఖ్యలో గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రోడ్లు, రైలు మార్గాలపైనా నీరు నిలవడంతో రాకపోకలన్నీ స్తంభించాయి. జాతీయ, అంతర్రాష్ట్ర రహదారులపైనా ఎక్కడి వాహనాలు అక్కడే అన్నట్లున్నాయి. ఒడిశాలో కురిసిన భారీ వర్షాలకు శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన నదులు ఉప్పొంగాయి. వంశధార, నాగావళి, బాహుదా, మహేంద్రతనయ నదులకు ఒక్కసారిగా వరద నీరు పోటెత్తింది. దీంతో ఇచ్ఛాపురం, పలాస, మందస, పాతపట్నం నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాలు నీటమునిగాయి. వేల ఎకరాల్లో పంట నీటమునిగింది.

ఉప్పొంగిన బాహుదా..

గురువారం ఒక్కరోజులోనే బాహుదా నదికి 86,458 క్యూసెక్కుల వరదనీరు చేరింది. దీంతో ఇచ్ఛాపురంలోని లొద్దపుట్టి వద్ద చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపైకి నీరు చేరి ఉదయం నుంచి సాయంత్రం వరకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. జాతీయ రహదారి పొడవునా ట్రాఫిక్ స్తంభించింది. జగన్నాథపురం, లొద్దపుట్టి, ధర్మవరం, తోటవూరు, బెల్లుపడ రోడ్డు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. 2013లో బాహుదా నదికి 83వేల క్యూసెక్కుల వరద వచ్చింది. అంతకుమించి మళ్లీ ఇప్పుడే వచ్చింది. మహేంద్రతనయ నది నీరు గ్రామాల్లోకి రావడం అరుదు. అర్నబ్ ప్రభావంతో కురిసిన వర్షాలకు పాతపట్నం మండలంలోని అచ్యుతాపురం, చంగుడి, గోపాలపురం, కొరసవాడ గ్రామాలు ముంపునకు గురయ్యాయి. 2018 తర్వాత మళ్లీ ఇప్పుడే నీరు చేరిందని ఆయా గ్రామాల ప్రజలు వెల్లడించారు.

పర్వతనేని మారుతాంబకు మంత్రి నివాళులు

నూజివీడు, అక్టోబర్ 29 : కాట్రేనిపాడు గ్రామానికి చెందిన పర్వతనేని మారుతాంబ పెద్దకర్మ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొని ఆమెకు నివాళులర్పించారు. నూజివీడు నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షుడు పర్వతనేని రమణ కుమార్ నాయనమ్మ, పర్వతనేని పాండురంగరావు (కాట్రేనిపాడు రాజా) తల్లి అయిన మారుతాంబ చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమెను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.కాట్రేనిపాడులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి కొలుసు పార్థసారథి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. మారుతాంబ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. పర్వతనేని రమణ కుమార్ కుటుంబానికి ఈ సందర్భంగా మంత్రి తన సానుభూతిని తెలియజేశారు. కుటుంబంలో పెద్దవారిని కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు. మారుతాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం ద్వారా ఆమెకు గౌరవపూర్వకంగా అంజలి ఘటించారు.కాట్రేనిపాడు గ్రామానికి చెందిన పర్వతనేని కుటుంబంతో సంబంధం ఉన్న ఈ కార్యక్రమంలో మారుతాంబను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు, బంధువులు నివాళులర్పించారు. పెద్దకర్మ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. మరణించిన వారి కుటుంబాలకు ఆప్తులు, ప్రజాప్రతినిధులు అండగా నిలవడం ఇలాంటి సందర్భాల్లో ప్రాధాన్యం సంతరించుకుంటుంది.మంత్రి కొలుసు పార్థసారథి మారుతాంబకు నివాళులర్పించి, పర్వతనేని పాండురంగరావు, పర్వతనేని రమణ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కాట్రేనిపాడులో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా మృతురాలి కుటుంబం పట్ల తన సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని పొందాలని ఆకాంక్షించారు.

తుఫాను నష్టంపై ప్రభుత్వానిదే నిర్లక్ష్యం: వైఎస్ జగన్

ప్రకారం దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు సమాచారం ఉందని వైఎస్ జగన్ తెలిపారు. ముఖ్యంగా కోనసీమ, గోదావరి జిల్లాలు, అనకాపల్లి ప్రాంతాల్లో నష్టం తీవ్రంగా ఉన్నట్లు పేర్కొన్నారు. కోతకు సిద్ధమైన వరి పంటలు నీట మునిగాయని, కొబ్బరి, అరటి సాగుతోపాటు ఆక్వా రంగం కూడా భారీగా నష్టపోయిందని వివరించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆక్వా చెరువుల్లో నీటికి గాలి అందించే యంత్రాలు పనిచేయక మత్స్య సంపదకు అదనపు నష్టం వాటిల్లిందని అన్నారు. వరి రైతులకు ఎకరాకు సుమారు రూ.40,000, అరటి రైతులకు ఎకరాకు దాదాపు రూ.2 లక్షలు, ఆక్వా రైతులకు ఒక్కో ఎకరాకు రూ.45 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు తమకు సమాచారం అందిందని పేర్కొన్నారు. అయితే ఈ మొత్తాలు ప్రాథమికంగా వెల్లడించిన అంచనాలేనని, వాస్తవ నష్టంపై క్షేత్రస్థాయి పరిశీలనతో స్పష్టత రావాల్సి ఉందని తెలిపారు.పంట నష్టానికి సంబంధించిన గణాంకాలను ప్రభుత్వం పదేపదే మారుస్తోందని, సహాయక చర్యలు, విద్యుత్ పునరుద్ధరణ, క్షేత్రస్థాయి అంచనాల్లో జాప్యం జరుగుతోందని వైఎస్ జగన్ ఆరోపించారు. మోంథా తుఫానుకు సంబంధించి దాదాపు రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇంకా పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. గతంలో రైతులకు అందుబాటులో ఉన్న ఉచిత పంటల బీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, రైతు భరోసా కేంద్రాలు, ఈ-క్రాప్ విధానాలు బలహీనపడ్డాయని విమర్శించారు. ఈ వ్యవస్థలు సమర్థంగా పనిచేయకపోతే రైతులకు పంట నష్టం సమయంలో సంస్థాగతంగా అందాల్సిన రక్షణ తగ్గిపోతుందని అన్నారు. తుఫాను బాధిత రైతులకు నష్టాన్ని సరిగ్గా నమోదు చేసి, అర్హత ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అన్నదాత సుఖీభవ పథకం కింద మూడేళ్లలో రూ.60,000 ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇప్పటివరకు రూ.19,000 మాత్రమే చెల్లించిందని వైఎస్ జగన్ ఆరోపించారు. ఇంకా రూ.41,000 చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. 2024 జూన్ నుంచి ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు కూడా ఆర్థిక సహాయం అందలేదని విమర్శించారు. మరోవైపు బియ్యం ధరలు పెరుగుతున్నాయని, ధాన్యం కొనుగోళ్లు, ఎగుమతుల వ్యవహారాల్లో కొందరి ఆధిపత్యం కొనసాగుతోందని ఆరోపించారు. కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో రైతులు పంట నష్టాలతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ధాన్యం కొనుగోళ్లలోనూ వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, రైతులు తమ పంటను విక్రయించుకోలేక నష్టపోయే పరిస్థితి రాకుండా చూడాలని కోరారు. తుఫాను బాధిత గ్రామాలను సందర్శించి రైతులు, ప్రజలకు అండగా నిలవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. పంట నష్టాన్ని నమోదు చేయించుకోవడంలో, ధాన్యం కొనుగోళ్లలో బాధిత రైతులకు సహకరించాలని సూచించారు. తుఫాను సమయంలో 8 మంది మరణించినట్లు వచ్చిన నివేదికలను ప్రస్తావిస్తూ, ప్రజలు ఇంకా ఇబ్బందులు పడుతున్నప్పుడు పరిస్థితులన్నీ అదుపులో ఉన్నాయని ప్రభుత్వం చెప్పలేదని విమర్శించారు. నష్టపోయిన కుటుంబాలకు సహాయం, పరిహారం అందేవరకు పార్టీ శ్రేణులు బాధితుల మధ్య ఉండాలని ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు వేగవంతం చేయడం, సరఫరాను పునరుద్ధరించడం, పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేయడం, అర్హులైన రైతులకు పరిహారం అందించడం ప్రభుత్వ తక్షణ బాధ్యతలని ఆయన పేర్కొన్నారు.

ఏపీ ఇంటర్ విద్యార్థులకు ఊరట.. ఫీజు చెల్లింపు గడువును పొడిగించిన బోర్డు

అమరావతి, అక్టోబర్ 29 :ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంటర్ బోర్డు ఊరట కల్పించింది. 2027 మార్చిలో జరగనున్న ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువును పొడిగించింది. వాస్తవానికి, ఫీజు చెల్లించేందుకు ఇవాల్టితో (అక్టోబరు 29) గడువు ముగియనుండగా, విద్యార్థుల సౌలభ్యం కోసం ఈ నిర్ణయం తీసుకుంది. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 10వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని బోర్డు కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ గడువులోగా ఫీజు చెల్లించలేని విద్యార్థులకు మరో అవకాశం కూడా కల్పించారు. రూ.1,000 ఆలస్య రుసుముతో నవంబర్ 17వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని వెల్లడించారు. అయితే, ఇదే చివరి అవకాశమని, ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ గడువు పొడిగింపు ఉండబోదని బోర్డు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి, నిర్దేశిత గడువులోగా ఫీజు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ పొడిగించిన గడువు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ చదువుతున్న రెగ్యులర్, ఒకేషనల్ విద్యార్థులతో పాటు, గతంలో ఫెయిల్ అయిన వారు, ప్రైవేటుగా పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు కూడా వర్తిస్తుందని బోర్డు పేర్కొంది. విద్యార్థులు తమ కళాశాలల ద్వారానే ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.పరీక్ష ఫీజు గడువు పొడిగింపు సమాచారాన్ని విద్యార్థులందరికీ తెలియజేయాలని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలను ఇంటర్ బోర్డు ఆదేశించింది. ఈ వివరాలను తప్పనిసరిగా కాలేజీ నోటీస్ బోర్డులపై ప్రదర్శించాలని సూచించింది. చివరి నిమిషంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు లేదా ఇతర ఇబ్బందులను నివారించేందుకు విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి చూడవద్దని అధికారులు సూచిస్తున్నారు. పరీక్ష ఫీజుకు సంబంధించిన కచ్చితమైన వివరాల కోసం విద్యార్థులు తమ తమ కళాశాలల యాజమాన్యాలను సంప్రదించాలని కోరారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

- ఏఎస్ పేటలో ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలతో సమావేశం
- శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమన్వయానికి పిలుపు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం

ఆత్మకూరు, అక్టోబర్ 29 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఏఎస్ పేట మండల కేంద్రంలోని కామాక్షి కల్యాణ మండపంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని మంత్రి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సమన్వయం కీలకమని, కూటమిలోని అన్ని వర్గాల నాయకులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలతో నిరంతరం మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవాలని, ఎన్నికల సమయంలో కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. ఆయా పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించడంతోపాటు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలోనూ కూటమి అభ్యర్థులకు మద్దతు పెంచేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, బూత్ స్థాయిలో బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలను ముందస్తు ప్రణాళికతో చేపడుతూ, కూటమి శ్రేణులంతా ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆనం రామనారాయణరెడ్డి కోరారు. గ్రామస్థాయి నుంచి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సమన్వయాన్ని బలోపేతం చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని అన్నారు. ఏఎస్ పేటలో జరిగిన ఈ సమావేశం ద్వారా రానున్న ఎన్నికలకు సంబంధించి కూటమి శ్రేణులకు కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.

అర్నబ్ తుఫానుతో రైతులకు అపార నష్టం!

- కాకరపర్రులో నేలకొరిగిన వరి, దెబ్బతిన్న అరటి తోటలు
- పంట నష్టాలను పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్
- అర్హులైన రైతులకు పరిహారం అందేలా చర్యలు
- నియోజకవర్గంలో సాధారణ పరిస్థితుల పునరుద్ధరణపై దృష్టి

పెరవలి, అక్టోబర్ 29 : అర్నబ్ తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి కందుల దుర్గేష్ భరోసా ఇచ్చారు. పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో తుఫాను కారణంగా నేలకొరిగిన వరి పంటలను, దెబ్బతిన్న అరటి తోటలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావుతో కలిసి పంట నష్టాన్ని పరిశీలించిన మంత్రి, బాధిత రైతులను పరామర్శించారు. ఆరుగాలం కష్టపడి పంటలను సాగుచేసి, దిగుబడి చేతికందే సమయంలో తుఫాను కారణంగా నష్టపోవడం బాధాకరమని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.తుఫాను కారణంగా వరి పొలాలు నేలకొరగడం, అరటి తోటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని మంత్రి పేర్కొన్నారు. పంట నష్టానికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల ద్వారా సేకరించి, క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేయి స్తామని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తామని భరోసా కల్పించారు. పంట నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను నమోదు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం సమన్వయంతో పనిచేసిందని కందుల దుర్గేష్ తెలిపారు. తుఫాను కారణంగా రహదారులపై కూలిపోయిన చెట్లను తొలగించడం, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం, తాగునీటి సరఫరా వంటి అత్యవసర సేవలను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. తుఫాను ప్రభావం తగ్గిన తరువాత కూడా ప్రజలకు అవసరమైన సేవలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు కొనసాగిస్తున్నామని వివరించారు.ఇప్పటికే నిడదవోలు మండలం పందలపర్రు గ్రామంలో తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించినట్లు మంత్రి తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం అక్కడ సుమారు 600 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించామని వెల్లడించారు. అయితే పంట నష్టానికి సంబంధించిన తుది వివరాలు అధికారుల పరిశీలన, అంచనాల అనంతరం స్పష్టమవుతాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఇతర గ్రామాల్లోనూ పంటలకు జరిగిన నష్టాన్ని గుర్తించి, బాధిత రైతుల వివరాలను సేకరించాల్సిన అవసరం ఉందన్నారు.

కూటమి విజయానికి పనిచేయండి.. లేదంటే సస్పెండ్ చేస్తాం

అమరావతి, అక్టోబర్ 29 : స్థానిక సంస్థల ఎన్నికల్లో రెబల్స్ (తిరుగుబాటు అభ్యర్థులు)గా బరిలో నిలిచిన అభ్యర్థులకు తెదేపా నోటీసులు ఇచ్చింది. విశాఖపట్నంలో కొందరు రెబల్స్‌కు కలిపి ఒకే నోటీసు ఇవ్వగా..అనంతపురంలో విడివిడిగా ఇచ్చారు. కూటమి పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలపాలని.. లేదంటే సస్పెండ్ చేస్తామని అందులో స్పష్టం చేసింది. పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగేలా వ్యవహరిస్తున్నారని పేర్కొంది. రెబెల్స్‌గా నిలిచిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ అభ్యర్థులతోపాటు.. డివిజన్లు, వార్డులకు పోటీ చేస్తున్న వారికి రెండు రోజులుగా నోటీసులు అందుతున్నాయి. విశాఖ ఉత్తర, దక్షిణ, పశ్చిమ నియోజకవర్గాలతోపాటు పెందుర్తి, భీమిలి, గాజువాకలో పోటీచేస్తున్న పలువురి పేర్లతో ఒకే నోటీసు ఇచ్చారు. అనంతపురంలో డివిజన్ల వారీగా రెబల్ అభ్యర్థుల పేర్లతో విడివిడిగా నోటీసులు పంపారు. పార్లమెంటు పార్టీ కార్యాలయ అధ్యక్షుల పేర్లతో వీటిని జారీ చేశారు.

1న పుర పోలింగ్‌కు 36,351 మందితో బందోబస్తు



అమరావతి, అక్టోబర్ 29 :వచ్చే నెల 1న జరగనున్న వంద పట్టణ స్థానిక సంస్థల పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రాష్ట్రవ్యాప్తంగా 36,351 మంది పోలీసు సిబ్బందిని మోహరిస్తోంది. పోలీసు సిబ్బందితో పాటు డ్రోన్లు, సీసీ కెమెరాలు, వీడియో గ్రాఫర్ల ద్వారా నిరంతర నిఘాకు చర్యలు తీసుకుంటున్నారు. అత్యంత సున్నిత కేంద్రాలు 671: వివిధ జిల్లాల్లో 671 పోలింగ్ కేంద్రాలను అత్యంత సున్నితమైనవిగా గుర్తించి వాటి వద్ద 3,355 మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. మరో 1,233 సున్నిత కేంద్రాల కోసం మరో 4,943 మందిని సిద్ధం చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల సంఘం హెచ్చరించింది. ఓటర్లు ఎలాంటి భయం,ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చింది. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరింది.

నేడు కలెక్టర్లు, ఎస్పీలతో ఎస్ఈసీ సమావేశం

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు కలెక్టర్లు, ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. 12,244 కేంద్రాల్లో 1న ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభవుతుంది. 1.03 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్‌కు అవసరమైన సామగ్రిని కార్పొరేషన్లు, మున్సిపల్ కార్యాలయాలకు అధికారులు పంపించారు. వీటిని ఈనెల 31న పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల్లో తరలించనున్నారు.

ఆర్నాబ్ తుపాను.. విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం

అమలాపురం, అక్టోబర్ 29 : ఆర్నాబ్ తుపాను ప్రభావంతో అంతరాయం ఏర్పడిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు చర్యలను వేగవంతం చేశారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను వీలైనంత త్వరగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు తగ్గించడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపడుతున్నారు. ఇందులో భాగంగా సంస్థ సంయుక్త నిర్వహణ సంచాలకుడు అమలాపురం డివిజన్‌లో పర్యటించి మరమ్మతు పనుల పురోగతిని పరిశీలించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకురావడానికి సిబ్బంది చేపడుతున్న చర్యలను సమీక్షించారు. అత్యవసర పనులకు ప్రాధాన్యం ఇస్తూ విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. అమలాపురం డివిజన్ పరిధిలోని 33 కిలోవోల్టుల ముమ్మిడివరం--ఐ.పోలవరం విద్యుత్ మార్గంలో చేపడుతున్న మరమ్మతు పనులను సంయుక్త నిర్వహణ సంచాలకుడు పరిశీలించారు. తుపాను కారణంగా విద్యుత్ లైన్లు, ఇతర పరికరాలకు ఏర్పడిన నష్టాన్ని అంచనా వేసి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం జరగకుండా క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మరమ్మతులకు అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచి, పనులను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. విద్యుత్ లైన్ల వద్ద పనిచేసే సిబ్బంది భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అనంతరం 132 కిలోవోల్టుల ముమ్మిడివరం ఉపవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి నుంచి సరఫరా అవుతున్న 33 కిలోవోల్టుల విద్యుత్ మార్గాల పరిస్థితిని సమీక్షించారు. ఏయే ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పూర్తయింది, ఎక్కడ మరమ్మతులు కొనసాగుతున్నాయి అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సరఫరాలో అంతరాయాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అనంతరం 33/11 కిలోవోల్టుల ఐ.పోలవరం ఉపవిద్యుత్ కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యుత్ పంపిణీ పరిస్థితిని పరిశీలించారు. మరమ్మతులకు అవసరమైన పరికరాలు, ఇతర సామగ్రి పంపిణీపై సమీక్ష నిర్వహించి క్షేత్రస్థాయి బృందాలకు అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. తెగిపడిన విద్యుత్ తీగలు, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు కనిపిస్తే వాటికి దూరంగా ఉండాలని, వాటిని తాకే ప్రయత్నం చేయకూడదని హెచ్చరిస్తున్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విడవలూరు, అక్టోబర్ 29 : విడవలూరు మండలంలోని వావిళ్ల గ్రామ పంచాయతీలో 'చెప్పాం.. చేస్తున్నాం' ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. విడవలూరు జడ్పీటీసీ కూటమి అభ్యర్థి చౌటూరు వెంకట శేషమ్మ, వావిళ్ల ఎంపీటీసీ కూటమి అభ్యర్థి బండ్ల వెంకట ప్రసాద్‌లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల ఎన్నికలు స్థానిక అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ, కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు అందించాలని కోరారు. ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలతో మాట్లాడిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ సమస్యల పరిష్కారం, స్థానిక అవసరాల గుర్తింపు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం వంటి అంశాలు స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యం సంతరించుకుంటాయని తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలు ఎన్నికల్లో చురుగ్గా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. విడవలూరు జడ్పీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న చౌటూరు వెంకట శేషమ్మకు, వావిళ్ల ఎంపీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న బండ్ల వెంకట ప్రసాద్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఇద్దరు అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలో పర్యటిస్తూ ఎన్నికల ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా అభ్యర్థులకు మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ

పరిధిలో రాజకీయ ప్రచారం ప్రాధాన్యం సంతరించుకుంది. 'చెప్పాం.. చేస్తున్నాం' నినాదంతో చేపట్టిన ప్రచారం ద్వారా ప్రజలకు తమ అభ్యర్థుల గురించి వివరించి, ఎన్నికల్లో మద్దతు కోరుతున్నట్లు ప్రచార వర్గాలు తెలిపాయి. గ్రామాభివృద్ధి, స్థానిక ప్రజల సమస్యలు, ఎన్నికైన ప్రతినిధుల బాధ్యతలపై ప్రజలతో చర్చించడం ప్రచార కార్యక్రమాల్లో భాగంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో వావిళ్ల గ్రామంలో నిర్వహించిన పర్యటనలో కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించాలని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎన్నికల ప్రచారం కొనసాగుతున్న నేపథ్యంలో వావిళ్ల గ్రామంలో కూటమి అభ్యర్థుల తరఫున మద్దతు కోరిన ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. చౌటూరు వెంకట శేషమ్మ, బండ్ల వెంకట ప్రసాద్‌లకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఎన్నికల్లో ఓటర్లు తీసుకునే నిర్ణయం గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల ఎంపికను ప్రభావితం చేయనుంది.

అనకాపల్లి జిల్లాలో వరద ఉధృతి.. అప్రమత్తమైన పోలీసులు

అనకాపల్లి, అక్టోబర్ 29 : తుపాను ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరద ప్రవాహం పెరుగుతుండటంతో అనకాపల్లి జిల్లాలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. రిజర్వాయర్లలోకి భారీగా వరద నీరు చేరుతుండటంతో దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నదులు, వాగులు, వంతెనల వద్ద ప్రమాదాలు జరగకుండా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అన్ని పోలీసు ఉపవిభాగాల అధికారులు, పోలీసు స్టేషన్ల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. పెద్దేరు రిజర్వాయర్‌లోకి భారీగా వరద నీరు చేరుతుండటంతో స్పిల్‌వే ద్వారా నాలుగు గేట్లు ఎత్తి, ప్రవాహానికి అనుగుణంగా సుమారు 6,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో మాడుగుల, బుచ్చయ్యపేట, చోడవరం, అనకాపల్లి పట్టణం, అనకాపల్లి గ్రామీణ ప్రాంతం, కశింకోట, అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధిలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. మరోవైపు కోణం రిజర్వాయర్ నుంచి బొడ్డేరు నదిలోకి సుమారు 1,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. చీడికాడ, చోడవరం ప్రాంతాల్లో నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా ఉన్న సమయంలో నదులను దాటేందుకు ప్రయత్నించవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

33వ వార్డులో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రచారం

విశాఖపట్నం, అక్టోబర్ 29 : జీవీఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 33వ వార్డులో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పర్యటించి స్థానిక ప్రజలను కలిశారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరుతూ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా అభ్యర్థులు చేపట్టాల్సిన కార్యక్రమాలు, వార్డు అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రజలతో మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా మేయర్ అభ్యర్థి డాక్టర్ ముక్కా శ్రావణికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. అలాగే 33వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి గరికన రమణికి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కూటమి అభ్యర్థుల తరఫున నిర్వహించిన ప్రచారంలో భాగంగా ఓటర్లను నేరుగా కలుసుకుంటూ తమ అభ్యర్థిత్వాన్ని వివరించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వార్డులో పర్యటించిన సందర్భంగా స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ప్రజలను కలుసుకుంటూ ఎన్నికల సందేశాన్ని వివరించారు. వార్డులోని ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతోపాటు, స్థానిక అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. 33వ వార్డులో నిర్వహించిన ప్రచారంలో స్థానిక సమస్యలు, అభివృద్ధి అవసరాలపై ప్రజలతో చర్చించారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను తెలుసుకుంటూ, ఎన్నికల సమయంలో తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకోవడం ద్వారా ప్రచారాన్ని విస్తృతం చేశారు. కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, జనసేన కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నందిగామలో జోరుగా మున్సిపల్ ఎన్నికల ప్రచారం

నందిగామ, అక్టోబర్ 29 : నందిగామ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. పట్టణంలోని 12, 13, 14, 15 వార్డుల్లో కూటమి నేతలు విస్తృతంగా పర్యటిస్తూ అభ్యర్థుల తరఫున ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్‌తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులు గద్దె శేషకుమారి, కొప్పాకుల వరలక్ష్మి, మేడ విజయ, షేక్ ఇమామ్ హుస్సేన్‌లకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రచారంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు సైతం ప్రచారంలో పాల్గొని ప్రజలను కలిశారు. ఆయా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి అభ్యర్థులను పరిచయం చేస్తూ, తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని, చేసిన పనులను వివరించేందుకే ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అభ్యర్థిస్తున్నామని తెలిపారు. నందిగామ పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టి, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని వివరించారు. ప్రజల ఆదరణతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో ఎన్నికల బరిలోకి దిగామని చెప్పారు. రాబోయే రోజుల్లో నందిగామ పట్టణ రూపురేఖలను మార్చేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే తమ లక్ష్యమని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. పట్టణంలో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా నందిగామను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా వార్డుల్లో ప్రజలను కలుస్తూ పట్టణ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను వివరించారు. స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, ప్రజల

ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్‌తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థికి ఒక ఓటు, తమ వార్డు కౌన్సిలర్ అభ్యర్థికి మరో ఓటు వేసి మద్దతు తెలపాలని కోరారు. పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగాలంటే కూటమి అభ్యర్థులకు ప్రజల సహకారం అవసరమని ప్రచారంలో వివరించారు. అభ్యర్థులు కూడా స్థానిక ప్రజలను కలుస్తూ తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. వార్డుల్లో ప్రజలతో మమేకమవుతూ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. "చెప్పాం.. చేస్తున్నాం.. నందిగామ అభివృద్ధే మా లక్ష్యం" అనే నినాదంతో కూటమి నేతలు ప్రజల ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికే చేపట్టిన పనులను వివరిస్తూ, భవిష్యత్తులో అమలు చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరాలు అందిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కూటమి నేతలు సమన్వయంతో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఇంటింటి ప్రచారం, స్థానిక సమావేశాల ద్వారా ఓటర్లను కలుస్తున్నారు.

భారీ వర్షాలు.. వరదలపై అప్రమత్తంగా ఉండాలి

అనకాపల్లి, అక్టోబర్ 29 : తుపాను ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, ఆకస్మికంగా వరదలు ముంచెత్తే ప్రమాదం నేపథ్యంలో అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. రిజర్వాయర్లలోకి భారీగా వరద నీరు చేరుతుండటంతో ప్రాజెక్టుల నుంచి దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నదులు, వాగులు, వంకల పరివాహక ప్రాంతాలు, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక నియంత్రణ గదిని ఏర్పాటు చేసి, 24 గంటల పాటు పరిస్థితులను సమీక్షిస్తున్నట్లు తెలిపారు. పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెద్దేరు రిజర్వాయర్‌లోకి భారీగా వరద నీరు చేరుతుండటంతో స్పిల్‌వే ద్వారా 4 గేట్లను ఎత్తి, ప్రవాహానికి అనుగుణంగా సెకనుకు 6,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో మాడుగుల, బుచ్చయ్యపేట, చోడవరం, అనకాపల్లి పట్టణం, అనకాపల్లి గ్రామీణ ప్రాంతం, కశింకోట, అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధిలో వరద ఉధృతి పెరిగే

అవకాశం ఉంది. మరోవైపు కోణం రిజర్వాయర్ నుంచి బొడ్డేరు నదిలోకి సెకనుకు సుమారు 1,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. చీడికాడ, చోడవరం ప్రాంతాల్లోని నదీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహాన్ని తక్కువగా అంచనా వేసి నదిని దాటేందుకు ప్రయత్నించవద్దని పోలీసులు హెచ్చరించారు.

ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- తెనాలిలో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ సాయికాంత్ వర్మ
- ఎన్నికల సామగ్రి, వాహనాలు ముందుగానే సిద్ధం చేయాలి
- సీసీ కెమెరాలు, మీడియా కేంద్రం ఏర్పాటు చేయాలి
- ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలి

తెనాలి, అక్టోబర్ 29 : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.యం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. గురువారం తెనాలిలోని వి.ఎస్.ఆర్. కళాశాలలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల సామగ్రి స్వీకరణ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. తెనాలి పురపాలక సంఘంతోపాటు తెనాలి డివిజన్ పరిధిలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు, జాప్యం తలెత్తకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి స్వీకరణ కేంద్రంలో అవసరమైన వస్తువులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు సామగ్రి తరలించేందుకు మార్గాల వారీగా వాహనాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. సామగ్రి పంపిణీ, స్వీకరణ సమయంలో రద్దీ ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు చేపట్టాలని, సిబ్బంది సమయానికి విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంతోపాటు నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులకు సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సాయికాంత్ వర్మ స్పష్టం చేశారు. ఆయా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల సామగ్రి భద్రపరిచే గదులు, ఓట్ల లెక్కింపు హాళ్లలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని మీడియాకు అందించేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. భద్రత, పారదర్శకతకు సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ఎన్నికల

సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. వాహనాల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసి, సామగ్రి పంపిణీ ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక సౌకర్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అర్హులైన సిబ్బందికి అవసరమైన సమాచారం అందించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని ముందుగానే సమీక్షించి, విధుల్లో ఉన్న అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు అన్ని దశల్లోనూ సమన్వయం ఉండాలని తెలిపారు. తనిఖీ సందర్భంగా ఏర్పాట్లపై అధికారులతో చర్చించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి ఆర్డీవో కె. శ్రీరమణి, పురపాలక సంఘం కమిషనర్ జె. రామ అప్పలనాయుడు, తహసీల్దార్ గోపాలకృష్ణతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని ఎలుగుబంట్ల మృతిపై పవన్‌కల్యాణ్ విచారం

అమరావతి: అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండలం కళ్యం గ్రామ పరిధిలో రైలు ఢీకొని ఎలుగుబంట్లు మృతిచెందిన ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతాల మీదుగా సాగే రైలు మార్గాల్లో వన్యప్రాణులు ప్రమాదాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. గతంలో ఇదే మార్గంలో రైలు ఢీకొని చిరుత మృతిచెందిన ఘటనను గుర్తు చేస్తూ అటవీ మార్గాల్లో రైళ్లు నడిపే లోకో పైలట్లు వన్యప్రాణి సంరక్షణ చర్యల్లో భాగంగా రూపొందించిన మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించేలా చూడాలని అన్నారు. ఈ అంశాలన్నీ రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లాలని పీసీసీఎఫ్ చలపతిరావును ఆదేశించారు. రైల్వే శాఖ ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అటవీ శాఖ అధికారులకు సూచించారు.

విధుల్లో ఉండగా మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఆర్థిక సాయం

నరసరావుపేట.అక్టోబర్ 29 రాజధాని వాయిస్ ::పల్నాడు జిల్లాలో వివిధ కారణాలతో మృతి చెందిన ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ల కుటుంబాలకు జిల్లా ఎస్పీ కె. జగదీష్ అదహళ్లి సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఆర్థిక సాయం అందజేశారు. ఎడ్లపాడు పీఎస్‌లో విధులు నిర్వర్తిస్తూ క్యాన్సర్‌తో మృతి చెందిన పీసీ కె. ఆంజనేయులు భార్య శివకుమారికి భద్రత కింద రూ. 3,20,000 చెక్కును, అలాగే శావల్యాపురం పీఎస్‌లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన పీసీ మహబూబ్ బాషా భార్య జాహెదా పర్వీన్‌కు చేయూత కింద రూ. 1,00,000 చెక్కును ఆయన అందజేశారు. పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సంఘ అధ్యక్షుడు టి. మాణిక్యాల రావు, పోలీసు కార్యాలయ సూపరింటెండెంట్ షఫీవుల్లా పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపు

అక్టోబర్ 30 నుంచి మద్యం విక్రయాలపై నిషేధం

ఎస్పీ జగదీష్ అదహళ్లి

నరసరావుపేట.అక్టోబర్ 29 రాజధాని వాయిస్ :పల్నాడు జిల్లాలో నవంబర్ 1న జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్లి తెలిపారు. ప్రజలు ఎలాంటి భయం, ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటర్లను బెదిరించినా, ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఎన్నికలు జరిగే నాలుగు మున్సిపాలిటీల్లో ప్రత్యేక బలగాలతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అక్టోబర్ 30 సాయంత్రం 5:00 గంటల నుండి నవంబర్ 2 ఉదయం వరకు మద్యం దుకాణాల అమ్మకాలను పూర్తిగా నిషేధిం చినట్లు తెలిపారు. అలాగే లాడ్జిలలో కొత్త వ్యక్తుల రాకపోకలపై నిఘా ఉంచాలని, అనుమానితులుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని యజమానులను ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

నక్కపల్లిలో హోంమంత్రి అనిత ఎన్నికల ప్రచారం

కూటమి అభ్యర్థులను బలపరచాలని పిలుపు

నక్కపల్లి.అక్టోబర్ 29రాజధాని వాయిస్ : పాయకరావుపేట నియోజకవర్గంలోని దేవవరం, గొడ్డిచర్ల గ్రామాల్లో హోంమంత్రి వంగలపూడి అనిత స్థానిక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నక్కపల్లిని జంషెడ్‌పూర్ తరహాలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో రానున్న పరిశ్రమలు, స్టీల్ ప్లాంట్ మరియు టాయ్ పార్క్ ద్వారా స్థానిక యువతకు, మహిళలకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.గోదావరి జలాలతో పాయకరావుపేట ప్రాంతంలో సాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయని, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. దేవవరం గ్రామంలో రెండున్నరేళ్లలో రూ.11 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసే జడ్పీటీసీ అభ్యర్థి రమేష్‌తో పాటు ఇతర కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో బలపరచాలని హోంమంత్రి అనిత ప్రజలను కోరారు.

మాచర్ల సర్వతోముఖాభివృద్ధే మా ఎజెండా

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్ల.అక్టోబర్ 29రాజధాని వాయిస్ : అభివృద్ధికి దూరంగా ఉంటూ, ఫ్యాక్షన్ కోరల్లో చిక్కుకుని తల్లడిల్లుతున్న మాచర్ల నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే తమ ధ్యేయమని, అదే తమ ప్రధాన ఎజెండా అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో వారు సుడిగాలి పర్యటనతో విస్తృతస్థాయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 30వ వార్డులో కూటమి పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులు, చైర్‌పర్సన్ అభ్యర్థి యెనుముల సుష్మా కేశవరెడ్డితో కలిసి టీడీపీ ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించారు. తదుపరి 31, 32, 33, 34 వార్డులలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు, అందిస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. నవంబర్ 1వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి, కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, గత రెండేళ్లన్నర పాలనలో రూ. 260 కోట్లతో మాచర్ల మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. పట్టణంలో అమృత్ స్కీమ్, సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు, బైపాస్ రోడ్డు పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నియోజకవర్గంలో ఫ్యాక్షన్‌ను తరిమికొడుతున్నామని, అరాచకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని తేల్చిచెప్పారు. మాచర్లలో వస్తున్న మార్పును ప్రజలు గమనిస్తున్నారని, స్థానిక ఎన్నికల్లో కూటమికి ఘన విజయం అందిస్తారని వారు జోష్యం చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు ధారునా యక్, మంజుల రెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, రాజబోయిన మధు, మధార్ సాహెబ్, గుండాల శ్రీను, కేశవరెడ్డి, రామాంజిరెడ్డి, అక్కిరెడ్డి, కొమెర దుర్గారావు, మోసిన్, అన్వర్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఆర్వోలకు శిక్షణ

విధుల నిర్వహణపై దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల

నరసరావుపేట.అక్టోబర్ 29 రాజధాని వాయిస్ : గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు వేగవంతమయ్యాయి. ఇందులో భాగంగా ఆర్వో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పర్యవేక్షణలో గురువారం ఈ శిక్షణ సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్ల మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ఆర్వోల పాత్ర ఎంతో బాధ్యతాయుతమైనదని పేర్కొన్నారు. ముఖ్యంగా సున్నితమైన, అతి సున్నితమైన పోలింగ్ స్టేషన్లలో సిబ్బంది నియామకం,అక్కడ నిర్వర్తించాల్సిన విధులపై స్పష్టమైన అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రారంభం నుండి ప్రక్రియ ముగిసే వరకు పోలింగ్ కేంద్రం లోపల, వెలుపల జరిగే ప్రతి పరిణామాన్ని నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు .నామినేషన్ల స్వీకరణ మొదలు కొని ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు అధికారుల ప్రవర్తన బాధ్యతాయుతంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి 14 రోజుల్లో ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. నోటిఫికేషన్ వెలువడిన రోజు నుండి మూడు రోజుల పాటు నామినేషన్లు స్వీకరిస్తారని, మరుసటి రోజు వాటి పరిశీలన ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆ తర్వాత అభ్యంతరాల స్వీకరణ, ఉపసంహరణ ఘట్టాలు ఉంటాయన్నారు. నామినేషన్ పత్రాలను అత్యంత జాగ్రత్తగా అధికారుల ఆధీనంలోనే ఉంచుకోవాలని, పరిశీలన సమయంలో ఇతరుల చేతికి ఎట్టిపరిస్థితుల్లో ఇవ్వరాదని స్పష్టం చేశారు. ఎవరి నామినేషన్ అయినా తిరస్కరించిన పక్షంలో, అభ్యర్థులు లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే, తిరస్కరణకు గల కారణాలను స్పీకింగ్ ఆర్డర్ ద్వారా లిఖితపూర్వకంగానే వివరించాలని ఆదేశించారు. దీనిపై ఎవరైనా అప్పీల్ చేసుకోవాలనుకుంటే ఆర్డీఓ వద్దకు వెళ్లే అవకాశం ఉంటుందని సూచించారు. నామినేషన్ కేంద్రాలకు రాకుండా ఎవరైనా అభ్యర్థులను అడ్డుకున్నట్లు ఫిర్యాదు అందినా, లేదా తమకు రక్షణ కల్పించాలని అభ్యర్థులు లిఖితపూర్వకంగా కోరినా వెంటనే స్పందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తక్షణమే సదరు దరఖాస్తును స్థానిక పోలీసు అధికారులకు పంపి వారికి పోలీసు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే న్యాయపరమైన చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుందని రిటర్నింగ్ అధికారులను ఆమె హెచ్చరించారు. అలాగే, బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థుల గుర్తులను తప్పనిసరిగా తెలుగు వర్ణమాల క్రమంలోనే అమర్చాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంచెనూ పకడ్బందీగా అమలు చేస్తూ, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిసేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ కృతిక శుక్ల పిలుపునిచ్చారు.

తుపాను ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటల పరిశీలన

- రైతులకు భరోసానిచ్చిన కలెక్టర్

తెనాలి.అక్టోబరు 29రాజధాని వాయిస్ :అర్నబ్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటలను తెనాలి మండలంలోని సోమసుందరపాలెం, కంచరపాలెం గ్రామాల్లో జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ గురువారం పరిశీలించారు. నేరుగా పొలాల్లోకి దిగి రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. నిలిచిన నీటిని వెంటనే బయటికి పంపాలని, శాస్త్రవేత్తల సలహాలతో పంటలను రక్షించుకోవాలని అధికారులను ఆదేశించారు. నష్టాలపై నివేదిక ఇవ్వాలని, రైతులను అన్నివిధాలా ఆదుకోవాలని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఆర్డీవో కె.శ్రీరమణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి, తహశీల్దార్ గోపాలకృష్ణ, వ్యవసాయ ముఖ్య శాస్త్రవేత్తలు డా. సిహెచ్ సుజాని రావు, డా. ఎం రత్నం, డా. ఎన్. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అర్నాబ్ తుఫాను ప్రతిస్పందనకు 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ మోహరింపు

ఢిల్లీ,ఒడిశా నుంచి చెరో 4 బృందాలను మోహరింపు కోసం విమానంలో తరలింపు

అమరావతి.అక్టోబర్ 29రాజధాని వాయిస్ :అర్నాబ్ తుఫాను ప్రతిస్పందన చర్యల్లో భాగంగా 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ మొత్తం 22 బృందాలను మోహరించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, యానాంల్లో (కేంద్రపాలిత ప్రాంతం) ప్రజా భద్రత, తరలింపు, సంసిద్ధత, సంబంధ వ్యవస్థల పునరుద్ధరణ, సహాయక చర్యలకు ప్రాప్యత కల్పించడంలో ఈ మోహరింపు భాగమైంది. ఈ 22 బృందాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి 14, ఒడిశా నుంచి 4, ఢిల్లీ నుంచి 4 బృందాలు ఉన్నాయి. ఒడిశా, ఢిల్లీ నుంచి వచ్చిన బృందాలను మోహరింపు కోసం విమానంలో తరలించారు. బృందాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, యానాం (కేంద్రపాలిత ప్రాంతం) అంతటా మోహరించారు. మొదటి రోజు బృందాలు లోతట్టు ప్రాంతాలు, తుఫాను ముప్పు ఉన్న ప్రాంతాలను సందర్శించాయి. స్థానిక భౌగోళిక పరిస్థితులు, చేరుకునే మార్గాలపై అవగాహన పొందడంతో పాటు పరిస్థితిని అంచనా వేశాయి. బృందాలు సముదాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, తుఫాను భద్రత, సంసిద్ధత, తరలింపు, అధికారులతో సహకారం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాయి. చర్యల్లో భాగంగా మొత్తం 38 మందిని సురక్షిత ప్రాంతాలకి తరలించారు. అలాగే కంమ్యునికేషన్ వ్యవస్థలను పునరుద్ధరించి, ప్రాప్యత మరియు సహాయక చర్యలకు మద్దతుగా అడ్డంకిగా ఉన్నవాటిని తొలగింపు, పునరుద్ధరణ పనులు చేపట్టారు. 10వ బెటాలియన్ ఎన్డీఆర్ఎఫ్ బహుళ రాష్ట్రాల మోహరింపు ప్రజా భద్రత, తరలింపు, సంబంధ వ్యవస్థల పునరుద్ధరణ, సహాయక చర్యలకు ప్రాప్యత కల్పించడంలో మద్దతు ఇచ్చింది.

అభివృద్ధికి మద్దతు తెలపాలని ఎమ్మెల్యే జూలకంటి విజ్ఞప్తి

మాచర్లలో ముమ్మరంగా కూటమి ప్రచారం

మాచర్ల.అక్టోబర్ 29రాజధాని వాయిస్ :మాచర్ల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల నేతలు ప్రచారాన్ని వేగవంతం చేశారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో కూటమి నాయకులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా 1, 8వ వార్డుల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, 2, 3వ వార్డుల్లో టీడీపీ యువనేత గౌతమ్ జూలకంటి, 35, 36వ వార్డుల్లో మహిళా నాయకురాలు శోభారాణి వేర్వేరుగా ప్రచారంలో పాల్గొని ఓటర్లను కలిశారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ. 260 కోట్లు నిధులు తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తెలిపారు. స్థానిక అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు చైర్మన్ అభ్యర్థి యెనుముల సుష్మా కేశవరెడ్డికి మద్దతు తెలపాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా నాయకులు ప్రతి వీధిలోనూ తిరిగి స్థానికులతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, యెనుముల కేశవరెడ్డి, గడ్డ మల్లికార్జునరావు, గట్ల కోటిరెడ్డి, దుర్గారావు, శాంతి నాయుడు, వజ్రం నాయక్, బీజేపీ నాయకులు సురేష్, సీతాంజి తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

మాచర్ల.అక్టోబర్ 29 రాజధాని వాయిస్ :స్వామి వివేకానంద 164వ జయంతిని పురస్కరించుకుని, రాజమండ్రి రామకృష్ణ మఠం సౌజన్యంతో మాచర్ల శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు జాగృతి పోటీలు నిర్వహించారు. స్థానిక జడ్పీ బాలికల పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి, హెచ్‌ఎం ఉషారాణి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ,విద్యార్థి దశ నుంచే నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవాలని, సీతా, సావిత్రి, దమయంతిల జీవితాలను ఆదర్శంగా తీసుకుని నవభారత నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ముత్యాల పాపిరెడ్డి, షేక్ చిన్న లాలు సాహెబ్, ఎర్రబోతుల నాగ శంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పోలూరి మల్లికార్జున రావు, రత్నం, పిఈటి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ,ఎంపీటీసీ కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కృతిక శుక్ల

నరసరావుపేట.అక్టోబర్ 29రాజధాని వాయిస్ :జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్ల గురువారం నరసరావుపేటలోని పెట్లూరివారిపాలెం ఏఎమ్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పోలింగ్ సామగ్రి సేకరణ, పంపిణీకి ఎంపీటీసీ, జెడ్పీటీసీల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాల్లో భద్రత, సీసీ కెమెరాలు, సిబ్బంది నియామకం, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మరియు ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com